సాక్షి
నంద్యాల
మంగళవారం ♦ 9 ♦ మే ♦ 2023



అన్నదాన పథకానికి విరాళం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్టణానికి చెందిన బి.శివరావు రూ.1,11,116 విరాళంగా అందజేశారు. దాతకు విరాళాల బాండ్‌ను ఇచ్చారు.



శాస్త్రోక్తంగా సహస్రదీపార్చన

శ్రీశైలంటెంపుల్: శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్లకు సోమవారం సహస్రదీపార్చన సేవ నిర్వహించారు. మండపంలో వెయ్యి దీపాలను వెలిగించి ఉత్సవమూర్తులకు పూజలు చేపట్టారు.



మెరుపు తీగ.. యమపాశమై !

జిల్లాలో సోమవారం వేర్వేరు చోట్ల పిడుగు పాటుకు ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. మరో నలుగురికి గాయాలయ్యాయి. మూడు కుటుంబాల్లో విషాదం నెలకొంది. 8లో▸

న్యూస్‌రీల్

జిల్లాలో మోస్తరు వర్షాలు

- పలు ప్రాంతాల్లో వడగండ్ల వానలు

నంద్యాల(అర్బన్): నంద్యాల జిల్లాలోని పలు మండలాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అక్కడక్కడా వడగండ్ల వాన కురవడంతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కొత్తపల్లె మండలంలో అత్యధికంగా 10.4 మి.మీ, అవుకు మండలంలో అత్యల్పంగా 1.4 మి.మీ వర్షం కురిసిందని డీఆర్‌ఓ పుల్లయ్య తెలిపారు. ఆత్మకూరు మండలంలో 7.2 మి.మీ, కొలిమిగుండ్ల, జూపాడుబంగ్లా, పాములపాడులో 5.2, నంద్యాల 5.0, పగిడ్యాలలో 4.4 మి.మీ వర్షం కురిసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 1.5 మి.మీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు.

ఐదుగురు ఎస్‌ఐల బదిలీ

బొమ్మలసత్రం: నంద్యాల జిల్లాలో పని చేస్తున్న ఐదుగురు ఎస్‌ఐలను డీఐజీ సెంథిల్‌కుమార్ బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అవుకు ఎస్‌ఐ జగదీశ్వరరెడ్డిని డోన్ రూరల్ పోలీసుస్టేషన్‌కు, డోన్ రూరల్ ఎస్‌ఐ సురేష్‌ను శిరివెళ్లకు, శిరివెళ్ల ఎస్‌ఐ శరత్‌కుమార్ రెడ్డిని రుద్రవరానికి, అలాగే వీఆర్‌లో ఉన్న రామ్మోహన్‌రెడ్డిని నంద్యాల తాలూకా ఎస్‌ఐగా, అక్కడ పని చేస్తున్న గంగయ్య యాదవ్‌ను శ్రీశైలం టూటౌన్ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

స్టాఫ్ అసిస్టెంట్ పోస్టుల ఎంపిక జాబితా విడుదల

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో స్టాఫ్ అసిస్టెంట్ల పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితా సోమవారం విడుదలైంది. 18 పోస్టుల భర్తీకి గత ఏడాది నవంబరు నెలలో నోటిఫికేషన్ విడుదల కాగా, ఈ ఏడాది జనవరిలో ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించారు. నెల రోజుల క్రితం ఒక పోస్టుకు ముగ్గురు ప్రకారం పిలిచి ఇంటర్వ్యూలు చేశారు. ఇందులో ఎంపికైన వారి వివరాల జాబితాను డీసీసీబీ వెబ్‌సైట్ www.kurnooldccb.com ఉంచారు. నియామక పత్రాలను పోస్టల్ అడ్రస్‌కు పంపుతామని డీసీసీబీ సీఈవో పి.రామాంజనేయులు తెలిపారు.

ఓ విద్యార్థి..ఇదిగో పుస్తకం!

- జిల్లాలో 2,92,957 మంది విద్యార్థులు
- 57.72 లక్షల పాఠ్య పుస్తకాలు అవసరమని ఇండెంట్ పెట్టిన అధికారులు
- ఇప్పటికే జిల్లాకు చేరిన 21.52 లక్షల పుస్తకాలు
- మొదటి స్పెల్‌లో మండల కేంద్రాలకు 15.22 లక్షల పాఠ్య పుస్తకాల పంపిణీ
- 9వ తరగతికి ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలు
- జగనన్న కానుకల్లోని వస్తువులు సైతం జిల్లాకు చేరిక

విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు, నాలుగు నెలలు గడిచినా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల చేతిలో పాఠ్యపుస్తకాలు ఉండవు. దీంతో ఏం చదువుకోవాలో తెలియక వారు.. ఏం చేయాలో తెలియక ఉపాధ్యాయులు సతమతమయ్యేవారు. ఇదంతా 2019కి ముందు. ఇప్పుడు స్కూళ్లు తెరిచిన తొలిరోజే పాఠ్యపుస్తకాలు ఇస్తున్నారు. పిల్లల విద్యాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో 2023–24 విద్యా సంవత్సరం పుస్తకాలు సైతం ముందుగానే జిల్లాకు చేరుతున్నాయి.



గోదాములో ఉన్న పాఠ్యపుస్తకాలు



పుస్తకాలను మండల కేంద్రాలకు తరలిస్తున్న దృశ్యం

కర్నూలు సిటీ: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ముఖ్యంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యంగా పలు చర్యలు తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదని పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బూట్లు, సాక్సులు, టై, యూనిఫాం, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, బ్యాగు ఉచితంగా అందిస్తున్నారు. 'జగనన్న విద్యాకానుక' పేరుతో అమలు చేస్తున్న ఈ పథకం దేశంలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించడమే కాక పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. విద్యా సంస్కరణల్లో భాగంగా సర్కారు ఇప్పటికే ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం చదువును ప్రవేశపెట్టి ఆంగ్లంతో పాటు తెలుగులో పుస్తకాలు ముద్రించి ఇస్తోంది.

ఉమ్మడి జిల్లాకు 57.72 లక్షల పుస్తకాలు

ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, రెసిడెన్షియల్, కస్తూరిబా పాఠశాలలు, ఏపీ మోడల్ స్కూళ్లు మొత్తం 1,493 ఉన్నాయి. ఈ స్కూళ్లలో 2,92,957 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరందరికీ అన్ని రకాల పాఠ్య పుస్తకాలు కలిపి 57.72 లక్షలు అవసరమని జిల్లా విద్యాశాఖ అధికారులు ఇండెంట్ పెట్టారు. సుమారుగా 21.52 లక్షల పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరాయి. ఈ పుస్తకాలను ప్రస్తుతం మండల కేంద్రాలకు చేర్చే ప్రక్రియ చేపట్టారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 9వ తరగతి సిలబస్‌లో మార్పులు చేశారు. ఈఏడాది నుంచి ఎన్‌సీఈఆర్‌టీ స్థాయి పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు అందించనున్నారు. గతేడాది నుంచే 6వ తరగతి నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్య పుస్తకాలను అందజేస్తున్నారు. భవిష్యత్తులో ఉన్నత పాఠశాలలో ఉన్నటువంటి పేద విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగే వివిధ పోటీ పరీక్షల్లో రాణించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అన్ని సౌకర్యాలు ఉన్న స్కూళ్లను సీబీఎస్‌సీ సిలబస్ అమలు చేసేందుకు ఎంపిక చేసింది.

2.92 లక్షల మందికి విద్యా కానుక కిట్లు...

ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో మొత్తం 1,493 స్కూళ్లు ఉన్నాయి. ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని 2,92,957 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అందజేయనున్నారు. గతంలో ఒక్కో విద్యార్థికి విద్యా సంవత్సరం ప్రారంభం తర్వాత రెండు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు మాత్రమే ఇచ్చేవారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మూడు జతల యూనిఫాం, బ్యాగు, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, ఇంగ్లిషు–తెలుగు పిక్టోరియల్ డిక్షనరీలు, నోట్స్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు అందిస్తున్నారు. ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పెద్ద బ్యాగు, 200 పేజీల వైట్ లాంగ్ నోట్ బుక్స్ 3, రూల్డ్ లాంగ్ బుక్స్ 4, బ్రాడ్ రూల్డ్ (గీతలు) 1, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ ఇస్తున్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు పెద్ద సైజు బ్యాగు, నోటు బుక్స్, బూట్లు, సాక్సులు, అదనంగా మరో రెండు నోటు బుక్స్ ఇస్తారు. కానుకల్లోని వస్తువులన్నింటినీ కలిపి కిట్ల రూపంలో ఇవ్వనున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాలకు జూన్ 10వ తేదీ నాటికి వాటిని చేర్చనున్నారు.

పాఠశాలల పునఃప్రారంభం రోజే పంపిణీ



జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 16.79 లక్షల పాఠ్యపుస్తకాలు అవసరం ఉండగా, మొదటి స్పెల్‌లో జిల్లాకు మొత్తం 4.92 లక్షలు వచ్చాయి. వీటిని ఆయా మండల కేంద్రాలకు చేర్చాం. డిక్షనరీలు పూర్తి స్థాయిలో వచ్చాయి. వీటితో పాటు జగనన్న విద్యాకానుక కిట్లను సైతం మండల కేంద్రాల నుంచి స్కూల్ పాయింట్లకు చేర్చుతున్నాం. అన్ని వస్తువులను కిట్ రూపంలో తయారు చేసి పాఠశాలల పునఃప్రారంభం రోజు పంపిణీ చేస్తాం. – **అనురాధ, డీఈఓ, నంద్యాల**

పంట నష్టంపై నివేదిక రూపొందించాలి

- ఏపీఎంఐపీ ఓఎస్‌డీ వైవీఎస్ ప్రసాద్



దెబ్బతిన్న అరటితోటలను పరిశీలిస్తున్న అధికారులు

మహానంది: అకాల వర్షాలతో అరటి తోటల్లో ఎకరాకు 33 శాతం కంటే ఎక్కువగా నష్టం వాటిల్లితే నివేదిక ఇవ్వాలని గుంటూరు ఏపీఎంఐపీ ఓఎస్‌డీ, జిల్లా స్పెషల్ ఆఫీసర్ వైవీఎస్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఇటీవల అకాల వర్షాలతో నష్టపోయిన అరటి తోటలను సోమవారం పరిశీలించారు. తిమ్మాపురం, బుక్కాపురం, కృష్ణనంది పరిసరాల్లోని అరటితోటలను క్షేత్రస్థాయిలో సందర్శించి నష్టతీవ్రతపై అంచనాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుక్కాపురంలోని రైతుభరోసా కేంద్రంలో రైతులకు సూచనలు, సలహాలు అందించారు. మహానంది మండలంలో సుమారు 120 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. ఉద్యానశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన వారి వివరాలు సేకరించాలన్నారు. సూక్ష్మ సేద్య పథకంలో భాగంగా ఆయా కంపెనీల ప్రతినిధులు ఈనెల 15వ తేదీలోగా రైతులకు డ్రిప్ పరికరాలు, మెటీరియల్‌ను అందించేలా ఆదేశించామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి నాగరాజు, సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మ, తిమ్మాపురం సొసైటీ చైర్మన్ పగడాల నాగరాజు పాల్గొన్నారు.

ఉత్తీర్ణత శాతం పెరగాలి

పాణ్యం: ప్రతి జూనియర్ కళాశాల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని జేడీ వెంకట కృష్ణారెడ్డి హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని ఏపీ మోడల్‌స్కూల్‌లో నిర్వహిస్తున్న రెమిడియల్ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెయిల్, ఇంప్రూమెంట్ రాస్తున్న విద్యార్థులకు ఈ తరగతులు ఎంతో ఉపయోగమన్నారు. విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల వారీగా సులభతర పద్ధతిలో బోధించాలని అధ్యాపకులను ఆదేశించారు. తరగతులకు రాని విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి వారు కచ్చితంగా హాజరయ్యేలా చూడాలన్నారు.



సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
Experienced LECTURERS
- BOTANY
- ZOOLOGY
Salary: 35,000/- to 40,000/-
MASTERS & KNRM Jr. Colleges
Behind Shakunthala Kala Mandhir, Nandyal Road, Kurnool.
86869 68687
99123 15383

అపోలో ఫార్మసీలో చోరీ

కోవెలకుంట్ల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అపోలో ఫార్మసీలో ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. సోమవారం ఎస్‌ఐ వెంకటరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. గుర్తు తెలియని వ్యక్తులు ఫార్మసీ డోర్ తాళం పగలగొట్టి లోనికి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. క్యాష్‌బాక్స్‌లోని రూ.70వేల నగదు ఎత్తుకెళ్లారు. ఫార్మసీ ఫార్మసిస్ట్ శ్రీరాముల సుందరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

THE DISTRICT CO-OPERATIVE CENTRAL BANK LTD
Door No. 46-1-C, Budhawarpeta, Opp : Govt. Regional Eye-hospital, Kurnool - 518 002. Fax No. 08518- 255510
RBI License No. RPCD. Co-op(H). 18/05.08.01/2011-12
RECRUITMENT OF STAFF ASSISTANTS
It is hereby informed that the provisional list of Selected Candidates for the post of Staff Assistants was already hosted in the Bank's WEBSITE: www.kurnooldccb.com. The apppointment letter will be communicated to the selected canditates to the postal address and Email ID's as given by them.
Sd/- Chief Executive Officer

WALK-IN INTERVIEW
Wanted Lady Teachers To Teach Pre Primary Montessori Trained Teachers
- Wanted Primary & Upper Primary High School all Subjects and PET's,
- Wanted Principal & Academic Incharges
Q: P.G. with B.Ed. desirable | Salary Negotiable
Interview Date : 09/05/2023, 15/05/2023 10.00 A.M. onwards
NERAVATI ENGLISH MEDIUM SCHOOL
opp: Bharathamatha Temple, Tekke, Nandyal.
Contact : 96669 32203, 63029 50018

BALA ACADEMY
RAVINDRA HIGH SCHOOL
Near Atmakur Busstand, Park Road, Nandyal - 518501
Principal & Vice Principal :
Qly: B.Sc/B.A/M.Sc/M.A. - B.Ed with good experience
Principal Salary : up to 40K, Vice Principal Salary : up to 30K
Teachers All Subjects :
High School (IIT & Non-IIT) English, Maths, Physical Science, Biology, Social
Salary : up to 30K Basing on SUB & experience
Qly: B.Sc/B.A/M.Sc/M.A/M.Ed with B.Ed.
Primary Teachers :
(Classes : I-V) English, Telugu, Hindi, Maths, General Science, Social Studies, Salary : up to 20K
Pre Primary Teachers :
Classes : Nursery, L.K.G., U.K.G., Mother Teacher Salary : up to 15K
Admin Supervisors :
Qly: Any Degree with experience, Salary : up to 20K
Accountant with 5 year experience in reputed Educational Institutions, PET's with B.P.Ed/D.P.Ed/M.P.Ed. Salary : up to 18K
Computer Operator :
Qly: Any degree with 5 Years experience. Salary : up to 18K
Good knowledge in Computer skills.
Walk-in-Interview on 13-05-2023 - 14-05-2023
Time : 10.00 A.M. to 5.00 P.M.
Contact - 99892 45029, 98498 15888
Send it your resumes: ravindrahighschoolndl@gmail.com

SRI NAVANANDI HIGH SCHOOL
(Recognised by Govt. of A.P.)
Nandyal road, Nandikotkur, Nandyal dist.
Contact:76750 88449, 95536 33632.
WANTED TEACHERS :
SNHS Invites Applications from Well qualified candidates with 2 to 10 years experienced for the following posts.
Pre-Primary :
(Nursery, LKG & UKG Classes). Salary : Rs. 6,000/- to Rs. 10,000/-
Qualification : P.P. T.T.C. (or) T.T.C.
Primary :
(I to V th Classes) Salary : Rs. 10,000/- to Rs. 15,000/-
Qualification : T.T.C. (or) B.Ed.,
Subjects : Telugu, Hinidi, English, Maths, Science & Social Studies
High School :
(VI to X th Classes) Salary : Rs. 12,000/- to Rs. 22,000/-
Qualification : B.Ed. (or) M.Ed.
Subjects : Telugu, Hinidi, English, Maths, N.S/P.S & Social Studies
Computer Education:
Salary : Rs. 10,000/- to Rs. 15,000/-
Qualification : B.Sc. (Comp) (or) B.Com (Comp) with MS Office, PGDCA
P.E.T (or) P.D.
Salary : Rs. 10,000/- to Rs. 15,000/-
Qualification : UGD P.Ed (or) B.P.Ed.
Walk-in-Interview Dates: 09-05-2023 to 15-05-2023
Timing : 10.00 A.M. 1.00 PM and 2.00 PM to 4.00 P.M.
Note: Attend with Original Certificates (Demo Compulsory)
Boarding and Lodging will be provided for Non local candidates.
Whatsapp No. Director : 76750 88449, C.E.O. : 95536 33632

మెరుపు తీగ యమపాశమై..



● పిడుగుపాటుతో జిల్లాలో ముగ్గురు మృత్యువాత ● మరో నలుగురికి గాయాలు

పిడుగులు ప్రాణాలు తీస్తున్నాయి. మెరుపు తీగలు యమపాశాలై కాటేస్తున్నాయి. సోమవారం జిల్లా వ్యాప్తంగా వేర్వేరు చోట్ల ముగ్గురు వ్యక్తులు పిడుగుపాటుకు గురై మృత్యువాత పడ్డారు. సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై భారీ ఉరుములు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. ఈ సమయంలో పలు చోట్ల పిడుగులు పడ్డాయి. సమీపంలో ఉన్న ముగ్గురు వ్యక్తులు పిడుగు శబ్దానికి షాక్ గురై మృతి చెందారు. మృతుల్లో రైతు, మహిళ కూలీ, ఇంటర్ విద్యార్థి ఉన్నారు. ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంది.

కొనుగోలు చేసిన ఎద్దులను ఇంటికి చేర్చకుండానే..



మృతిచెందిన నానేపాటి (ఫైల్)

ఆలూరు రూరల్: తాను రెండెకరాల రైతు. వ్యవసాయంలో మరింత రాణించాలని, జీవనోపాధి మెరుగుపరుచుకోవాలని ఆలోచించాడు. ఎద్దులను కొనుగోలు చేసి గ్రామంలో ఇతరుల పొలాలకు బాడుగ వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ఈ మేరకు సంతకు వెళ్లి ఎద్దులను కొనుగోలు తిరిగి వస్తుండగా పిడుగుపాటుకు గురై మృత్యువాత పడ్డాడు. ఆలూరు మండలం మొలగవల్లిలో ఈ విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గోపిని నానేపాటి (38), భార్య భూ లక్ష్మి ఇద్దరు కలసి సోమవారం పత్తికొండ సంతకు వెళ్లారు. అక్కడ జత ఎద్దులను కొనుగోలు చేసి మధ్యాహ్నం ట్రాలీ ఆటోలో బయలుదేరారు. ఆటోలో లోపల భూలక్ష్మి, డ్రైవర్, మరొకరు ఉండగా, ట్రాలీలో ఎద్దులను ఎక్కించాడు. వాటిని చూసుకునేందుకు నానేపాటి ఆటో క్యాబిన్‌పై ఎక్కి కూర్చున్నాడు. మొలగవల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని ఎర్రబండ వంక వద్ద వస్తుండగా పక్కనే పిడుగు పడింది. ఆటో టాప్‌పై కూర్చున నానేపాటి పిడుగు శబ్దానికి షాక్‌కు గురై ఆటో పైనే ప్రాణాలు వదిలాడు. వీపు భాగమంతా కాలిపోయింది. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ డాక్టర్ నాయక్ తెలిపారు. నానేపాటి మృతి పట్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిన్న ఈరన్న, మొలగవల్లి జెడ్పీ స్కూల్ పీఎంసీ చైర్మన్ రామాంజినేయులు సంతాపం వ్యక్తం చేశారు.

ఆరేళ్ల క్రితం తండ్రి.. ఇప్పుడు తల్లి

● అనాథలైన ముగ్గురు పిల్లలు



మృతి చెందిన లక్ష్మీదేవి

డోన్ టౌన్: చిన్న మల్కాపురం గ్రామంలో సోమవారం పిడుగుపాటుకు యర్రగుంట్ల గ్రామానికి చెందిన మహిళా కూలీ లక్ష్మీదేవి (35)మృతి చెందగా మరో నలుగురికి గాయాలయ్యాయి. యర్రగుంట్ల గ్రామానికి చెందిన లక్ష్మీదేవితో పాటు పుణ్యవతి, అనిత, లక్ష్మి, ఖాసీం కూలీ పనుల నిమిత్తం చిన్నమల్కాపురం గ్రామ సమీపంలో పొలానికి వెళ్లారు. మధ్యాహ్నం పొలంలోని ఒక చెట్టుకింద కూర్చొని భోజనం చేసి చేతులు కడుగుతున్న సమయంలో ఒక్క సారిగా మెరుపులు, ఉరుములతో వాన కురిసింది. ఈ సమయంలో పక్కనే పిడుగు పడటంతో లక్ష్మీదేవి అక్కడికక్కడే మృతి చెందింది. మరో నలుగురు గాయపడగా చికిత్స నిమిత్తం డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆరేళ్ల క్రితం లక్ష్మీదేవి భర్త బోయ కిట్టు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అప్పటి నుంచి లక్ష్మీదేవి కూలీ పనులకు వెళ్తూ ఇద్దరు కుమార్తెలు, కుమారుడిని పోషిస్తోంది. పిడుగుపాటుతో తల్లి మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. పిల్లలు రోదిస్తున్న తీరు పలువురిని కలిచివేసింది. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లక్ష్మీదేవి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోయిలకొండ నాగరాజు, నక్కిశ్రీకాంత్, రామాంజనేయులు కోరారు.

తల్లిదండ్రులకు చేదోడుగా వచ్చి..

● పిడుగుపాటుతో యువకుడి మృతి
● ప్రాణాలతో బయటపడిన మృతుని తల్లి



పిడుగుపాటుకు మృతి చెందిన ఆవుల విష్ణు



ప్రాణాలతో బయటపడిన మృతుని తల్లి లక్ష్మి

పగిడ్యాల: జీవాలను మేపుకుంటూ వలస వచ్చిన తల్లిదండ్రులకు చేదోడుగా వచ్చిన ఓ యువకుడు పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. సోమవారం సాయంత్రం పగిడ్యాల – కొణిదేల రహదారి మధ్య పొలాల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం తూముకుంట బొల్లవరం గ్రామానికి చెందిన కురువ ఆవుల నాగేంద్ర, అతని భార్య లక్ష్మి దాదాపు పది నెలల క్రితం జీవాలు మేపుకోవడానికి పగిడ్యాల మండలానికి వలస వచ్చారు. ఇటీవల ఇంటర్ పరీక్షలు పూర్తి కావడంతో వారి కుమారుడు ఆవుల విష్ణు(18) కూడా వారి వద్దకు చేరుకున్నాడు. ప్రతి రోజు జీవాలను మేపుకుని, రాత్రి వేళ ఒప్పందం ఉన్నా పొలాల్లో మందను నిలిపేవారు. ఈ క్రమంలో కొణిదేల గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో మందను నిలిపారు. సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండటంతో పొలంలో ఉన్న వేప చెట్టు కిందకు విష్ణు పరుగెత్తాడు. ఇంతలోనే చెట్టుపై పిడుగు పడటంతో యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఈ ప్రమాదంలో మృతుని వద్ద ఉండే ఆండ్రాయిడ్ సెల్ పేలి గుండె ఉండే ప్రాంతంలో గాయాలు కావడంతో హఠాన్మరణం చెందినట్లు తెలుస్తోంది. చెట్టుకు కొద్ది దూరంలో ఉన్న మృతుని తల్లి లక్ష్మి ప్రాణాలతో బయటపడింది. సమాచారం అందుకున్న ముచ్చుమర్రి హెడ్‌కానిస్టేబుల్ వేణుగోపాల్ ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. వీఆర్వో నాగన్న పంచనామా నిర్వహించగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చేతికొచ్చిన కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

స్పందన వినతులను తక్షణమే పరిష్కరించాలి

● జాయింట్ కలెక్టర్ నిశాంతి



వినతులు స్వీకరిస్తున్న జేసీ నిశాంతి

నంద్యాల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం 'జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని' ప్రారంభిస్తున్న నేపథ్యంలో స్పందనలో స్వీకరించిన ప్రతి వినతిని పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నిశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాల్‌లో వినూత్న రీతిలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జేసీ నిశాంతితో పాటు డీఆర్‌ఓ పుల్లయ్య, తదితర జిల్లాధికారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సీఎం ఈ నెల 9న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నేపథ్యంలో అన్ని మండలాల అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌కు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాలు జారీ చేసి పెండింగులో ఉన్న లబ్ధిదారుల వివరాలను ఈకేవైసీ వలంటీర్ల ద్వారా పూర్తి చేయించి మంగళవారం సాయంత్రం లోగా నివేదికలు పంపేందుకు ఎంపీడీవోలు, తహసీల్దార్లు, హౌసింగ్ ఏఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్పందనలో 175 దరఖాస్తులు వచ్చాయని, వీటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

● ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

బొమ్మలసత్రం: బనగానపల్లె వెంకటాపురం గ్రామానికి చెందిన నవీన్‌కుమార్ అనే వ్యక్తి తమకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 2.80 లక్షలు తీసుకొని మోసం చేశాడని అదే మండలానికి చెందిన పండ్లాపురం గ్రామానికి చెందిన శివబాలాజీ, వేణుగోపాల్ సోమవారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఏడు నెలలు గడుస్తున్నా డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని, న్యాయం చేయాలని ఎస్పీని వేడుకున్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 82 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి ఫిర్యాదులు అందాయన్నారు. కొన్ని ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్ని ఫిర్యాదులు ఆయా స్టేషన్ పరిధిలోని అధికారులకు పంపామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వమే బతికించింది!

● ఇంఫాల్ నుంచి సురక్షితంగా సొంతూళ్లకు..



కోల్‌కతా విమానశ్రయంలో జిల్లా విద్యార్థులు

కర్నూలు(సెంట్రల్): ఉన్నత విద్య కోసం ఇంఫాల్ వెళ్లి అక్కడ అల్లర్లలో చిక్కుకున్న విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం క్షేమంగా సొంతూళ్లకు చేర్చింది. కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి 11మంది విద్యార్థులు మణిపూర్‌లో అగ్రికల్చర్, ఎన్ఐటీ కోర్సుల్లో చదివేందుకు వెళ్లారు. అయితే ఇటీవల అక్కడ రెండు తెగల మధ్య చెలరేగిన గొడవలు హింసకు దారి తీయడంతో రాష్ట్రంలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారిని సొంతూళ్లకు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంది. అందులో భాగంగా 11 మందిలో ఇప్పటికే ఆరుగురు వారి స్వగ్రామాలకు చేరుకున్నారు. మిగిలిన ఐదుగురు కూడా కోల్‌కతా విమానశ్రాయంలో రాత్రి 11, 2 గంటలకు హైదరాబాద్ వచ్చే విమానాల్లో వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. కాగా, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి త్వరగా స్పందించి తమ పిల్లలను తీసుకొచ్చి అప్పగించడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

క్షేమంగా ఇంటికి చేర్చారు

నేను మణిపూర్ సెంట్రల్ యూనివర్సిటీలో చదువుతున్నా. అక్కడ ఒక్కసారిగా అల్లర్లు చెలరేగడంతో భోజనానికి కూడా ఇబ్బంది అయింది. విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు కూడా ఏమీ చేయలేకపోయారు. చివరకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి మమ్మల్ని స్వస్థలాలకు చేర్చారు. సాయంత్రం 6 గంటలకు నిడ్జూరులోని మా ఇంటికి చేరుకున్నాం. సీఎం జగన్‌కు కృతజ్ఞతలు.

– ప్రశాంత్‌రెడ్డి, నిడ్జూరు, కర్నూలు మండలం

తల్లిదండ్రులను చూస్తామనుకోలేదు

మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లతో మళ్లీ మా అమ్మానాన్నలను చూస్తామనుకోలేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నేరుగా మమ్మల్ని మా ఇంటి దగ్గరకే తీసుకొచ్చి వదిలిపెట్టింది. మధ్యాహ్నం 1.20 గంటలకు శంషాబాద్ వచ్చాం. అక్కడి నుంచి 6.40 గంటలకు ఇంటికి చేరుకున్నా. అక్కడ పరిస్థితులు చల్లబడే వరకు ఇక్కడే ఉండాల్సి వస్తుంది. ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం

– జి.సేలంరాజు, రెవెన్యూ కాలనీ, కర్నూలు

విషాదం

● ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ
● తల్లీ, కుమార్తె దుర్మరణం



సంఘటనల స్థలంలో మృతదేహాలు



కుమార్తె మానసతో తల్లి లక్ష్మి (ఫైల్)

బనగానపల్లె రూరల్: తల్లిదండ్రులను చూసేందుకు భర్తతో కలిసి బైక్‌పై వెళ్తున్న ఓ మహిళ బిడ్డతో సహా దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటన బనగానపల్లె – ప్యాపిలి రహదారిలోని దద్దణాల సమీపంలో చోటు చేసుకుంది. బనగానపల్లె ఎస్‌ఐ రామిరెడ్డి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. ప్యాపిలి మండలం అలేబాద్ గ్రామానికి చెందిన ఎస్.మనోహర్, లక్ష్మి దంపతులకు కుమార్తె మానస (2) ఉంది. కాగా లక్ష్మి తల్లిదండ్రులు రాంపుల్లయ్య, రామేశ్వరి బనగానపల్లెలో ఉన్నారు. వారిని చూసేందుకు సోమవారం చిన్నారిని వెంట పెట్టుకుని దంపతులిద్దరూ బైక్‌పై బయల్దేరారు. మార్గమధ్యలో దద్దణాల సమీపంలో బనగానపల్లె నుంచి గుత్తికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న బైక్‌ను ప్రమాదశాత్తూ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కింద పడిన లక్ష్మి, చిన్నారి మానసలపై బస్సు టైర్లు వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మనోహర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ రామిరెడ్డి వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా మృతుల కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్ వద్ద ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను తమకు అప్పగించాలని కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. ఎస్‌ఐ వచ్చి బాధితులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామిరెడ్డి తెలిపారు. తల్లి, కూతురు ఒకేసారి ఇలా రోడ్డుప్రమాదంలో మృతి చెందడంతో బంధువు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

నంద్యాల(అర్బన్): నంద్యాల పట్టణంలో ఈనెల 10న నిర్వహించే పాలిసెట్‌కు 12 కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలిసెట్‌కు 4,400 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. 10వ తేదీ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఫీజు చెల్లించలేని అభ్యర్థులకు హాల్‌టికెట్ రాని పక్షంలో పాలిసెట్ రిజిస్ట్రేషన్ ఫారం, రెండు ఫొటోలు, ఓసీ, బీసీలకు రూ.400, ఎస్సీ, ఎస్టీలకు రూ.100తో పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, డిజిటల్ వాచీలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేది లేదన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే 9912377723ను సంప్రదించాలన్నారు.

క్లుప్తంగా

11 నుంచి రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు

కోవెలకుంట్ల: పట్టణంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత పాండురంగ విఠలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 11వ తేదీ నుంచి ఉమ్మడి రాష్ట్రాల ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 11వ తేదీన పాలపండ్ల విభాగంలో నిర్వహించే రాతిదూలం లాగుడు పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వృషభరాజముల యజమానులకు రూ. 50వేలు, ద్వితీయ, తృతీయస్థానాల్లో రూ. 40వేలు, రూ. 30వేలు, తర్వాతి రెండుస్థానాల్లోని విజేతలకు రూ. 20వేలు, రూ. 10వేలు బహుమతులు ప్రదా నం చేస్తామన్నారు. అలాగే 13వ తేదీన న్యూ కేటగిరి విభాగంలో జరిపే ఎడ్ల బలప్రదర్శనలో మొదటి స్థానంలోని వృషభరాజముల యజమానులకు రూ. లక్ష, తర్వాతి స్థానాల్లో రూ. 80వేలు, రూ. 60 వేలు, రూ. 40 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. దాతల ఆర్థిక సహకారంతో బహుమతులు ప్రదానం చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వృషభరాజముల యజమానులు ఈ నెల 10వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9989376207ను సంప్రదించాలని వివరించారు.

హిజ్రా ఆత్మ హత్య



మృతుడు సాయి పల్లవి (ఫైల్)

డోన్ టౌన్: పట్టణంలోని త్రివర్ణ కాలనీలో నివాసం ఉంటున్న సాయిపల్లవి (సాయినాథ్‌రెడ్డి వయస్సు21) అనే హిజ్రా ఆత్మహత్య చేసుకున్నారు. పట్టణ ఎస్‌ఐ శరత్ కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఆవుకు మండలం జూంతూరు గ్రామానికి చెందిన సాయినాథరెడ్డి నాలుగేళ్ల క్రితం హిజ్రాగా మారి డోన్ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ పట్టణంలో నివసించేవారు. బంధువులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఇంటికి వెళితే తనను నిరాకరిస్తారని మనస్తాపంతో సోమవారం తెల్లవారుజామున ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన తోటి హిజ్రాలు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సాయినాథ్‌రెడ్డి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెల్లడించారు.

వేసవిలో తరగతులు నిర్వహిస్తే చర్యలు

నంద్యాల(సిటీ): జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు వేసవిలో ఎలాంటి తరగతులు నిర్వహించకూడదని ఆర్ఐఓ గురవయ్య శెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. అకడమిక్ ఇయర్ ప్రారంభం కాకుండానే ఇంటర్మీడియెట్ రెగ్యులర్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తే బీఐఈ ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించిన విద్యార్థులకు మాత్రమే రెమిడియల్ తరగతులు నిర్వహించాలని తెలిపారు. ఎంసెట్, వివిధ ఎంట్రెన్స్ పరీక్షల పేరుతో ఎటువంటి క్లాసులు నిర్వహించకూడదని చెప్పారు.

పద్మశాలి విద్యార్థులకు ప్రతిభ అవార్డులు

కర్నూలు(అర్బన్): ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన విద్యార్థుల(10వ తరగతి, ఇంటర్‌లో మెరిట్)కు ప్రతిభ అవార్డులు అందించనున్నట్లు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు భీమనపల్లె వెంకటసుబ్బయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 10వ తరగతిలో 540, ఇంటర్మీడియట్‌లో 900 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు అవార్డులకు అర్హులన్నారు. మెరిట్ ఆధారంగా మొదటి బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.7,500, తృతీయ బహుమతిగా రూ.5 వేలు, కన్సోలేషన్ బహుమతులుగా రూ.2 వేలతో పాటు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందిస్తామన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని, జూన్ 11న ఉదయం 10.30 గంటలకు నంద్యాల సంజీవనగర్‌లోని భద్రావతి భావనారుషి దేవాలయ కళ్యాణ మండపంలో అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తామన్నారు. వివరాలకు శంకర్ (9908541124), బ్రహ్మయ్య (9701232676), వెంకటరామయ్య (9908386822), ఎం.మంగపతి(9390458889)ను సంప్రదించాలన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సిరివెళ్ల బ్రాంచ్ (14377), నంద్యాల జిల్లా
స్వాధీనతా ప్రకటన
రూల్ 8 (1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కోసం)
రూల్ 4 క్రింద (చరాస్తి కోసం)
A/c No: 32038806770 HL, 32670110740 Sur,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిరివెళ్ల బ్రాంచ్ -14377, నంద్యాల జిల్లా అధీకృత అధికారియగు దిగువ సంతకందారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ ... [illegible] ... 06.05.2022 తేదీగల డిమాండ్ నోటీసు జారీ ... మొత్తం రూ.21,94,069.09 + రూ.72,328.00 ... [illegible] ... 60 రోజుల్లోగా తిరిగి చెల్లించాలని ... [illegible]
* డిమాండ్ నోటీస్ జారీ చేసిన తర్వాత రుణగ్రహీత చేసిన రూ.3,21,000/-ల మొత్తాన్ని మినహాయించిన తర్వాత.
[illegible]
తేది: 03.05.2023, ప్రదేశం: సిరివెళ్ల | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో కోచింగ్ ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి. 94939 02958 [L-798971]

ADMISSIONS
■ R.R. క్రిస్టియన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, కర్నూలు నందు B.Sc(N), PBBSC (N)/ GNM (స్టాఫ్ నర్స్) & MSRR కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి కర్నూలు. (ఫిజియోథెరపి డాక్టర్) కోర్స్ కొరకు మేనేజ్‌మెంట్ కోట సీట్లు కొరకు సంప్ర: 94402 89937 [L-799414]

PARAMEDICAL
■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1347]

REAL ESTATE
PLOT FOR SALE
■ Plot For Sale at Balaji Nagar, Kurnool. Near Bhashyam School. North Face (40x60) 5 1/2 Cents. No Agents/ Brokets. Whatsapp: 00965-67627887 [L-799410]

HOUSE FOR SALE
■ కర్నూలు క్రిష్ణానగర్‌లో 51/2 సెంట్లలో 4 పోర్షన్స్ గల ఇల్లు అమ్మకానికి కలదు. పడమర-ఉత్తరం కార్నర్ బిట్టు. 95023 05990, 83098 61302 [L-798976]

WANTED
■ కర్నూలులోని చర్చి నందు వాచ్‌మెన్‌గా పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. మంచి జీతం+ వసతి కల్పించబడును. సంప్ర: 73309 24873, 90105 01799 [L-798963]
■ J.M. కంప్యూటర్స్ నందు పనిచేయుటకు హార్డ్‌వేర్ & అకౌంట్స్ & సేల్స్ పర్సన్ కావలెను. షాప్ నెం.1, అబ్దుల్లాఖాన్ ఎస్టేట్స్, కర్నూలు. సెల్: 98490 41008 [L-799415]
■ New Goutham Vidyanikethan E/M School. K.Nagalapuram (V), Gudur (M), Kurnool. Wanted EM Teachers 1st Class to 10th Class. Contact: 97034 45167, 63010 91501 [L-798957]
■ గ్రీన్ కో సోలార్ & హైడ్రోపవర్ (పిన్నాపురం, ఓర్వకల్లు, కర్నూలు జిల్లా) లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 13,500/- విద్యార్హత 10 th. సం. 81061 84820, 96763 44428 [L-799422]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజీలు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1190688]
■ DHL International Cargo Courier Servicesలో వర్క్ చేయుటకు క్యాబిన్ క్రాలోడింగ్ full సర్వీసెస్, Office Admin Supervisors, Ground Staff, Team Leaders కావలెను. Q: 10th to any Degree , డిప్లొమా ITI, Age: 18 to 35, Food + Room free. Salary: 25,000/- to 32,000/- Ph: 81255 60645 [B-1165888]
■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 8019995348 [G-786238]
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 7995365999 [HA-143]
■ భారత జాతీయ ప్రభుత్వ సంస్థ (IIHR) రూపొందించిన అత్యంత నిత్యావసరమైన హెల్త్ ప్రొడక్ట్‌ను మీ సిటీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు(60000/-) సంప్ర: 9381273113, 8179714596 [G-785817]

■ కర్నూలు, నంద్యాల జిల్లాల్లో గల గ్రామీణ ప్రాంతాల వారికి మా కంపెనీలో 18 మంది స్త్రీ / పురుష ఉద్యోగాలు. జీతం : 13000 + బోనస్ 6000 + ఫ్రీ రూమ్ & ఫుడ్. అర్హత : SSC / డిగ్రీ (పాస్/ఫెయిల్). సంప్ర : సింధు ప్రమోషన్స్, Govt.హాస్పిటల్ ప్రక్కన, నంద్యాల. సెల్ : 9701864175. [A-7531]
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9848571888 [H-793424]
■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786243]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటనల కొరకు సంప్రదించండి
94909 94349
94412 10725